:: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన – 26.08.2021 ::

:: గానం : పద్మవిభూషన్ – డా॥ మంగళంపల్లి బాలమురళీ కృష్ణ ::

**01.** పల్లవి : అన్నియును అతని కృత్యములే ।
యెన్నియైనా అవును అతడేమి సేసినను ॥ ॥ అన్నియును ॥

**02.** చరణం : అణురేణు పరిపూర్ణుడవలి మోమైతేను ।
అణువౌను కమలభవాండమునైన ।
ఫణిశయనుని కృపాపరిపూర్ణమైతే ।
తృణమైన మేరువౌ స్థిరముగా నపుడే ॥ ॥ అన్నియును ॥

**03.** చరణం : పురుషోత్తముని భక్తి పొరపొచ్చమైతే ।
ఎరవులౌ నిజసిరులు ఎన్నైనను ।
హరిమీద చింతపాయక నిజంబైతే ।
నిరతి బట్టినవెల్లా నిధానములే ॥ ॥ అన్నియును ॥

**04.** చరణం : మదనగురుని సేవ మదికి వెగటైతేను ।
పదివేలు పుణ్యములు పాపంబులే ।
పదిలమై వేంకటాపతి భక్తి కలిగేను ।
తుదిపదంబునకెల్ల దొడవవు నపుడే ॥ ॥ అన్నియును ॥

\- - -